COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది: 17 ఫిబ్రవరి, 2019.

## బిఎస్ఎన్ఎల్ సమ్మెకు సిపిఐ(యం) సంఘీభావం

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్‌ను కాపాడాలని బిఎస్ఎన్ఎల్ ఆల్ యూనియన్స్ & అసోసియేషన్స్ (ఏయూఎబి) చేస్తున్నమూడు రోజుల సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ సంఘీభావం తెలుపుతున్నది.

బిఎస్ఎన్ఎల్ లాభాపేక్ష లేకుండా ప్రతి గ్రామంలోను, కొండప్రాంతాలలోను ప్రజలకు సమాచార సేవలు అందిస్తున్నది. నేడు ప్రైవేటు సంస్థల అక్రమాల వలన సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. నష్టాల్లో ఉన్న ఎయిర్‌టెల్, ఐడియా లాంటి ప్రైవేటు సంస్థలకు రాయితీలు ప్రకటిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగమైన బిఎస్ఎన్ఎల్‌కు మాత్రం ఒప్పందం ప్రకారం ఇవ్వవలసిన వనరులను కూడా ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేస్తున్నది. డిఓటి నుండి మ్యుటేషన్‌పై భూములు బదలాయించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. 4జి స్పెక్ట్రం కేటాయింపులు చేయకుండా తాత్సారం చేస్తున్నది. రిలయన్స్ జియోకు అక్రమ పద్ధతిలో 4జి స్పెక్ట్రం, వాయిస్ కాల్స్ లైసెన్సును ఇచ్చింది. 58 సంవత్సరాలకే రిటైర్మెంట్, వాలంటరీ రిటైర్మెంట్‌లు పేరుతో ఉద్యోగులను భారీగా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నది.

ప్రపంచంలోని 7 అతి పెద్ద సంస్థలలో ఒకటైన బిఎస్ఎన్ఎల్‌ను పునరుద్ధరణ పేరుతో ముక్కలుముక్కలుగా చేసి ప్రైవేటు పరం చేయడానికి ప్రయత్నిస్తున్నది. దీనిని తిప్పికొట్టి ప్రభుత్వ రంగాన్ని తద్వారా ఉద్యోగ భద్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నది. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకోవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు తగిన ఆర్థిక వనరులు, రాయితీలు కల్పించాలని, వేతన సవరణ చేయాలని కోరుతున్నాము. తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు తలపెట్టిన మూడు రోజుల సమ్మెకు సిపిఐ(యం) సంపూర్ణమద్దతు ప్రకటిస్తున్నది.

విప్లవాభివందనములతో...

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి